

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం 04-10-2025


## కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలపై

# కాషాయ జెండా ఎగరేస్తాం

- ప్రజలంతా బీజేపీవైపే చూస్తున్నారు
- ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం
- మిమ్ముల్ని గెలిపించుకునే బాధ్యత నాదే-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో,అక్టోబర్( ప్రజాజ్యోతి): కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ చైర్మన్ పీఠాలను బీజేపీ కైవసం చేసుకోబోతోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు.సాయంత్రం కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్స్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీల సమావేశానికి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్బంగా బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఎప్పుడెప్పుడు ఓడిద్దామా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, తాను సైతం ఎన్నికలు ఎప్పుడెప్పుడు జరుగుతాయా అని ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. తాజామాజీ సర్పంచులు, రైతులు, మహిళలు, వృద్దులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులే ఈసారి కాంగ్రెస్ ను ఓడించబోతున్నారని, బీజేపీకి వాళ్లే బ్రాండ్ అంబాసిడర్లు కాబోతున్నారని పేర్కొన్నారు.

మిగతా 4లో...

# అవినీతిపై చర్యలేవీ?



కరీంనగర్ టౌన్, అక్టోబరు 3: రెండేళ్ల క్రితం నగర సుందరీకరణలో భాగంగా నగరంలోని పలు ముఖ్యకూడళ్లలో చేపట్టిన జంక్షన్ల బ్యూటిఫికేషన్ పనుల్లో భారీగా అవినీతి జరిగిందనే విమర్శలు వెల్లువెత్తాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనుల్లో కూడా లక్షలాది రూపాయలను స్వాహా చేశారని పలువురు కమిషనర్ మొదలుకొని కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ముఖ్యమంత్రికి, విజిలెన్సు, ఇతర దర్యాప్తు సంస్థలకు మాజీ కార్పొరేటర్లతోపాటు నగరపౌరులు ఫిర్యాదు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం స్మార్ట్‌సిటీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ పట్టణ ప్రగతి నిధులతో వందల కోట్ల రూపాయలతో నగరపాలక సంస్థ పరిధిలో జంక్షన్లు, పార్కులు, ఓపెన్ జిమ్స్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, రోడ్లు, డ్రైనేజీలు, వరద మురుగునీటి కాలువ లు, కల్వర్టుల నిర్మాణాలను చేపట్టారు. తెలంగాణచౌక్‌లోని ఇందిరాచౌక్ జంక్షన్‌ను దాదాపు కోటి రూపాయలకుపైగానే వెచ్చించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ జంక్షన్‌కు సంబం ధించి ఇప్పటికే 90 లక్షలకుపైబడి బిల్లులు కూడా చెల్లించినట్లు తెలిసింది. ఇంకా మిగిలిన బిల్లుల కోసం కాంట్రాక్టర్ అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఒక్క ఈ జంక్షన్‌కు కోటి రూపాయలకు పైగా ఖర్చు చేసినట్లు బిల్లులు రికార్డు చేశారని, దీనిలో భారీగా అవకతవకలుజరిగాయని పిర్యాదు చేశారు. దీనిపై విజిలెన్సు, క్వాలిటీ కంట్రోల్ అధికారులతో పాటు, మున్సిపల్ అధికారులు కూడా విచారణ జరిపినట్లు తెలిసింది. అయితే రెండేళ్లకే జంక్షన్ నిర్వహణ సరిగా లేక కోటి రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. అలాగే వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ముందు జంక్షన్, కాపువాడ జంక్షన్, తీగెలవంతెన సమీపంలోని బైపాస్ జంక్షన్‌ల బ్యూటిఫికేషన్‌కు లక్షల్లోనే వెచ్చించారు. జంక్షన్ల నిర్వహణ పూర్తిగా గాలికి వదిలివేశారు. జంక్షన్‌ల సుందరీకరణ ఖర్చుపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 20 నుంచి 25 లక్షలలోపు అయ్యే జంక్షన్లకు ఎక్కువ బిల్లులు రికార్డు చేసి ప్రజాధనం దండు కున్నారని విమర్శిస్తున్నారు.



# విజయదశమి నుండి ప్రజలందరికీ శుభాలు కలగాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్- ఎల్లబండిపై సందడి చేసిన ఆది శ్రీనివాస్

మిగతా 4లో...

## ఘనంగా గాంధీ జయంతి ఉత్సవాలు

**ఆర్యవైశ్య అధ్యక్షులు కూర సంతోష్**



**ముస్తాబాద్ అక్టోబర్ 3 ( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఉన్న ఆర్యవైశ్య సోదరులందరూ గాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు మండల ప్రధాన కార్యదర్శి కూర సంతోష్ మాట్లాడుతూ ప్రజలు, నాయకులు, ముఖ్యంగా యువత గాంధీ మార్గంలో నడవాలని, గాంధీ చెప్పిన మాటలు చెడు వినవద్దు, చెడు చూడవద్దు, చెడు మాట్లాడవద్దు అన్న నినాదం బాటలో ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా ఆచరిస్తే ఎలాంటి గొడవలకు తావు లేకుండా ఉంటుందన్నారు. గాంధీ బాటలో నడిచినవారు ఎంతో ఎత్తుకు ఎదిగారని ఉన్నత హోదాలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మహిళతో సహా కూతురు అదృశం కేసు నమోదు



ఎస్సై రాహుల్ రెడ్డి . ఎల్లారెడ్డిపేట అక్టోబర్3(ప్రజా జ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన మహిళ తన కూతురుతో తల్లిదండ్రులకు చెప్పాకుండా పోయిందని ఆమె తండ్రి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాహుల్ రెడ్డి గారు కేసు నమోదు చేశారు. 2020లో తన కూతురు సుమలత(23) ను కథలాపూర్ మండలం చింతకుంటకు చెందిన ఆలకుంట లక్ష్మణ్ కు ఇచ్చి వివాహం జరిపించారు. ఫిర్యాదుదారుడి భార్య లక్ష్మి ఈ నెల 27న కూతురు వద్దకు వెళ్లి స్వగ్రామం అయినటువంటి గొల్ల పెల్లికి తీసుకొచ్చింది. మరుసటి రోజు అనగా 28 వారికి నాడు ఉదయం 6 గంటలకు తన కూతురు సుమలత, మనమరాలు నిషితను తీసుకొని చెప్పబడకుండా వెళ్ళిపోయింది. బంధువులైనలో చుట్టుపక్కల వారి ఇళ్ళలో వెతకగా ఆమె ఆచూకీ లభించకపోవడంతో ఫిర్యాదు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

## గౌడ సంఘం అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు మంజూరు



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం లో కోరుట్ల పేట గ్రామం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన ఊరు గౌడ సంఘ భవనానికి 15 లక్షల రూపాయలను ఐదు లక్ష రూపాయలు తక్షణం, ప్రభుత్వం నుండి పది లక్షల రూపాయలను మంజూరు చేయిస్తానని గౌడ సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు .కోరుట్ల పేట గౌడ సంఘం సభ్యులు అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకు మేడిపల్లి సత్యం కు ఎప్పుడు రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేశారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు గూడ విజయ రెడ్డి పాల్గొన్నారు.

## రాణి రుద్రమదేవి మైదానంలో ఘనంగా రామ్‌లీలా వేడుకలు

**రామగిరి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :** సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి గ్రౌండ్‌లో దసరా మహోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ, ఐఎన్టియూసి కార్మిక యూనియన్ల ఆధ్వర్యంలో సింగరేణి సహకారంతో రామ్‌లీలా మహోత్సవం ఘనంగా జరిగింది. భక్తులు, కార్మిక కుటుంబాలు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక ఉత్సాహంతో కార్యక్రమాన్ని వీక్షించి ఆనందించారు. ఈ వేడుకను ఐఎన్టియూసి నేతలు కోట రవీందర్ రెడ్డి, ఎల్లంకి రామారావు, ఏఐటీయూసీ నాయకులు వై.వి.రావు, ఎమ్మార్సిరెడ్డి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఆర్జీ–3 ఏరియా జీఎం సుధాకర్ రావు, ఏఎల్పీ జీఎం కొలిపాక నాగేశ్వరరావు పాల్గొని అభినందనలు తెలిపారు. కార్మిక యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ సింగరేణి సహకారం, కార్మిక యూనియన్ల సమిష్టి కృషితో రామ్‌లీలా విజయవంతంగా



సాగిందని, భక్తుల ఉత్సాహమే ఈ సంప్రదాయాన్ని కొనసాగించడానికి ప్రేరణగా ఉందని పేర్కొన్నారు.

## మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

**పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు**

**గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలి**

**గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), అక్టోబర్ – 02:** మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, నేటి సమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని , గాంధీ జీవితంలో ఎప్పుడు షార్ట్ కట్స్ వెతుక్కోలేదని, న్యాయబద్ధంగా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ మొదలగు ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీ మహనీయులు ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని,



దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరాయంగా లక్ష్యం కోసం శ్రమిస్తే ఫలితం లభిస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. మన నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని, అటువంటి అవరోధాలను ఎదుర్కొంటూ మన లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది

**ఇంటింటికి బాకీ కార్డులు పంపిణీ చేయాలి.**

**బాకీ కార్డు విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**




**నల్లబెల్లి/ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** దసరా పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బాకీ కార్డు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలకు బాకీ పడిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు, 420 హామీలను నెరవేర్చుతామని చెప్పినా, 700 రోజులు గడిచిన ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయిందని అన్నారు.రైతులు, కూలీలు, మహిళలు, యువత, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు.రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయకపోవడం, రైతు భరోసా తగ్గించడం, వడ్ల ధాన్యం కొరకు బోనస్ ఇవ్వకపోవడం కాంగ్రెస్ వైఫల్యాలని ఎత్తి చూపారు.యూరియా కొరతతో రైతులు, కుటుంబాలు నెలల తరబడి లైన్లలో నిలబడ్డా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఫలితంగా పంట దిగుబడులు తగ్గి రైతులు భారీ నష్టాలు చవిచూశారని గుర్తుచేశారు.పంట నష్టానికి ఎకరాకు రూ.25,000 ఇవ్వాలని చేసిన తీవ్ర ఉద్యమాలు, ధర్నాలు పట్టించుకోవడం జరగకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ:నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామం, మున్సిపాలిటీ, మండల కేంద్రములలో ఇంటింటికీ బాకీ కార్డ్స్ పంపిణీ చేయాలని సూచించారు.కార్డులు ఇవ్వడం క్రమంలో తీసిన ఫొటోలు, సెల్ఫీలు తప్పనిసరిగా సోషల్ మీడియా వేదికలలో అప్‌లోడ్ చేయాలని పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డులు చూపించి హామీలను నిలదీయాలని కోరారు.ఈ బాకీ కార్డులను కాంగ్రెస్ నాయకుల ప్రచారాన్ని తిప్పికొట్టే బ్రహ్మాస్త్రంగా వినియోగించుకోవాలని సూచించారు.

# అలాయ్ బలాయ్ ను జయప్రదం చేయాలి

## సామాజిక ఐక్యవేదిక పెద్దపల్లి జిల్లా కన్వీనర్ క్యాతం

**గోదావరిఖని , అక్టోబర్ 3(ప్రజా జ్యోతి):** గోదావరిఖని సిరి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించ తలపెట్టిన అలాయ్ బలాయ్ ను విజయవంతం చేయాలని సామాజిక ఐక్యవేదిక పెద్దపల్లి జిల్లా కన్వీనర్ క్యాతం వెంకటరమణ,ఆహ్వాన కమిటీ అధ్యక్షులు బండారి రాజమల్లు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ముఖ్య అతిథులుగా జాతీయ ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రామచందర్,రామగుండ ఎమ్మెల్యేం రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డిహాజరు కానున్నట్లు తెలిపారు.13 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,వివిధ సామాజిక వర్గాలను ఒకే తాటిపైకి తీసుకురావడం,వైశ్యామ్యాలు మరచి కులమతీతలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో ఉండాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టామని వెల్లడించారు.వ్యక్తి సంస్కరణ సామాజిక పరివర్తనకు మూలమని,బోయ కులానికి చెందిన వాల్మీకి మహర్షి ఒక ఉదాహరణ అన్నారు.భక్త కబీర్ దాస్,భక్త తుకారం,బసవన్న,సంత్ రవిదాస్,స్వామి వేకానంద,జ్యోతిరావుపూలే,అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్




హెడ్గేవార్ లాంటివారు ఎందరో తాము ఎంచుకున్న మాధ్యమాల ద్వారా సమాజంలో మార్పుకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు.వారి స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి 50 కుల సంఘాల ప్రతినిధులు దాదాపు 500 మంది హాజరుకానున్నట్లు చెప్పారు.తెలంగాణ వంటకాలు అందించనున్నామని,అధిక సంఖ్యలో అన్ని సామాజిక వర్గాల ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.ఈ సందర్భంగా కార్యక్రమ బ్రోచర్లను ఆవిష్కరించారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు సబ్బు మల్లయ్య,రాంటెంకి శ్రీనివాస్,రెడ్డి భాస్కర్,దుబాని బొందయ్య,నంది నగేష్,బూర్ల దామోదర్,ఆర్ఎస్ మూర్తి,మాటేటి సతీష్,బొద్దుల వేణు పాల్గొన్నారు.

# గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికిబీజేపీ నేతల నివాళి





**వేములవాడ, అక్టోబర్ 3, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణ భారతీయ జనతా ఆధ్వర్యంలో గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అహింస వాదంతో దేశానికి స్వతంత్రం తెచ్చిన నేత మహోన్నత వ్యక్తి అన్నారు. అనంతరం లాల్ బహుదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. గాంధీ, శాస్త్రి అడుగు జాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని యువతకు సూచించారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి కలలుగన్న దేశాన్ని తయారు చేసేందుకు బిజెపి ప్రభుత్వంలో ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ కటకం శ్రీనివాస్, పిన్నింటి హనుమాన్లు, గుంటి కనకయ్య, అన్నం నరసయ్య, జగ్గాజీ రాజశేఖర్, బచ్చు వంశీ, డాక్టర్ వెంకన్న, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం బాధ్యతల స్వీకరణ

## జూనియర్ సివిల్ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన అధ్యక్షుడు గుడిసె సదానందం న్యాయవాదుల శుభాకాంక్షలు.

**వేములవాడ, అక్టోబర్ 3, (ప్రజాజ్యోతి):** వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది గుడిసె సదానందం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు గుడిసె సదానందంను శాలువాతో సన్మానించారు. అనంతరం వేములవాడ ఇంచార్జీ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల



సత్యనారాయణ, రేగుల దేవేందర్, పొత్తూరు అనిల్ కుమార్, వేముల సుధాకర్ రెడ్డి, పర్లపెల్లి అంజయ్య తదితరులున్నారు.

# గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

**కోనరావుపేట: అక్టోబర్.02(ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జయంతి వేడుకలు కోనారావుపేట మండలం లోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు మండలంలోని ధర్మారం గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి సీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హక్కుల సాధనకై శాంతియుత పోరాటాన్ని బోధించి ఆచరణలో



చూపిన మహాత్మా గాంధీ చిరస్మరణీయులు అని అహింస సత్యాగ్రహ సిద్ధాంతాలను తెలియజేసిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీనివాస్ ఓసీ జెఏసి రాష్ట్ర కన్వీనర్ జగిడి బాపురెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకన్న శ్రీకాంత్ రాములు శ్రీనివాస్ ఎల్లయ్య దేవరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వెంకటేశం ఎన్నిక



**వేములవాడ, అక్టోబర్ 3, (ప్రజాజ్యోతి):** తెలంగాణ బీసీ ఫెడరేషన్ కుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన ముద్ర కోల వెంకటేశం ఎన్నికయ్యారు. బీసీ ఫెడరేషన్ కులాల రాష్ట్ర అధ్యక్షులు బెల్లం దుర్గారావు, కోశాధికారి పసుపులేటి కరుణాకర్ వెంకటేశంను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వెంకటేశంకు బీసీ కులాలు అనగారిన కులాలు కృతజ్ఞతలు తెలిపారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నోడి భవితకు అండ

## -రూ.లక్షా22వేలు డిపాజిట్ చేసిన మిత్రులు..



**పెద్దపల్లి జిల్లాప్రతినిధి సెప్టెంబర్03(ప్రజాజ్యోతి):** తమతో చదువుకున్న స్నేహితుడి అకాల మరణంతో అనాధగా మారిన చిన్నోడికి చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు. రూ.లక్షా22వేల అయిదువందలను బ్యాంకులో స్నేహితుడి కుమారుడి పేరున పొదుపుచేసి బాండును శుక్రవారం నానమ్మ-తాతయ్యకు అందించారు. వివరాళిలా ఉన్నాయి. పెద్దపల్లి మండల రాంపల్లి గ్రామానికి చెందిన కనపర్తి సాగర్ రావు (37) ఇటీవల అనారోగ్యంతో మరణించినాడు. ఇదిలా ఉండగా ఏడునెలల క్రితం సాగర్ రావు సతీమణి సైతం ఆత్మహత్యకు పాల్పడింది. తల్లిదండ్రులు ఇరువురు మరణించడంతో వారి మూడేళ్ళ కుమారుడు శ్రీహాన్ష్ అనాధగా మారాడు. స్నేహితుడి కుమారుడి గురించి తెలుసుకున్న 2004 పదవతరగతి ట్రినీటీ పాఠశాల బ్యాచ్ విద్యార్థులు చేతులు కలిపారు. రూ.లక్షా22వేల అయిదువందలను సమీకరించి బాలుడి నానమ్మ-తాతయ్యకు పొదుపు బాండు రూపంలో అందించి తమ హృదయాన్ని చాటుకున్నారు. బాబు చదువులకు అయ్యే ఖర్చులు భరించడానికి మరో స్నేహితుడు రమణారెడ్డి ముందుకు వచ్చాడు. స్నేహితుల ఔదర్యాన్ని చూసిన గ్రామస్తులు వారిని అభినందించారు.

# స్నేహితుడి జ్ఞాపకార్థం రక్తదానం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03, (ప్రజాజ్యోతి):** ఏడాదిక్రితం మరణించిన స్నేహితుడి జ్ఞాపకార్థం రక్తదానం శిబిరాన్ని తోటిమిత్రులు శుక్రవారం చేపట్టారు. పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో జరిగిన శిబిరంలో పలువురు మిత్రులు మాట్లాడుతూ, తమతో చదువుకుని, ఆడిపాడిన స్నేహితుడు కుర్మ రాంప్రసాద్ గతేడాది మరణించాడని, ఆయన పేరుమీద పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. రక్తదానం చేసిన వారిలో తాడిశెట్టి శ్రీకాంత్, తాడిశెట్టి అరుణ్, కుర్మ ప్రవీన్, కుర్మ శివా, కొండా రేవంత్, సుతారి ప్రణయ్, రాజిరెడ్డి తరుణ్, బంటి తదితరులు ఉన్నారు. ఇందులో రేవంత్ అనే స్నేహితుడి 26వసారి రక్తదాణం చేసి తన ఉదారతను చాటుకున్నాడు.



## గోపా జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో గ్రూప్2 సాధించిన అభ్యర్థికి సన్మానం



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి) :**
గోప జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ కుమార్తె బుర్ర భువన ఇటీవల నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షల్లో ఉత్తీరులై కో ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా ఉద్యోగం సాధించింది గోప రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్ లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమాన్ని పట్టించుకోండి.




**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 3 ( ప్రజా జ్యోతి ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం ఏఐటీయూసీ కార్మిక భవన్ సుభాష్ నగర్ లో భవన నిర్మాణ కార్మిక సంఘ%శీ% సమావేశం నిర్వహించారు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం లో పని చేస్తున్న కార్మికులకు ఆక్సిడెంట్ కు 10 లక్షలు, సహజ మరణం కు 2లక్షలు ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘ%శీ% కృషి వల్ల సాధించుకోవడం జరిగింది అని, అదే విధంగా కార్మిక సంక్షేమ నిధిలో వున్న డబ్బులను హెల్త్ కార్డు ల పేరుతో 3వేల నుండి 3500 వరకు దండుకుంటున్నారని వెంటనే హెల్త్ చెకప్ లను బంద్ చేయాలని, దాని వల్ల హాస్పిటల్ లో ఎలాంటి ప్రయోజనం లేదని,కార్మికులకు అన్నిరకాల బెనిఫిట్స్ అందించాలని, 55సంవత్సరాలు నిండిన కార్మికులకు 5వేల పెన్షన్ ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు %ూజూ, ఇజూ% లను నియమించాలని, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని, 2009-2010 సంవత్సర%శీ% కు చెందిన కార్డులను రెన్యువల్ అయ్యే విధంగా చూడాలని, కార్మిక సంక్షేమ నిధిని ప్రయివేట్ పరం చేయకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, నర్సయ్య, శీలం. రవి, చేరాల. రవి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతికి కారకుడైన డ్రైవర్ పై కేసు నమోదు

**ఎస్సై రాహుల్ రెడ్డి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):**



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ భాష షరీఫ్ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా తన తండ్రి రాజ్ మహమ్మద్ (68) అనే వ్యక్తి గ్రామంలో ఉన్న మసీదులు మైజన్ చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. గురువారం ఉదయం 4:30 నిమిషాలకు మసీద్ కి వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన బొమ్మన వేణి కృష్ణ అతని కార్ నెంబర్ %ం 13 వ%% 6277 తో బలంగా, అతివేగంతో అజాగ్రత్తగా నడుపుతూ ఫిర్యాదు దారుని తండ్రి వెళ్తున్న ఎక్సెల్ వాహనాన్ని నెంబర్ %ం% 23 5367 ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కాలు విరిగిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. కావున నా తండ్రి మరణానికి కారణమైన కారు డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా క్రైమ్ నెంబర్ 316/2025,కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి గారు తెలిపారు.

## సెంటినరీ కాలనీ సీ-2లో దుర్గాదేవి నిమజ్జన వేడుకలు

**రామగిరి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :**
సెంటినరీ కాలనీ సీ-2 క్వార్టర్లలో శుక్రవారం దుర్గాదేవి నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులుగా కొనసాగిన అనంతరం, దుర్గాదేవి విగ్రహాన్ని గోదావరి నదిలో నిమజ్జన కార్యక్రమంలో భాగంగా వీధుల్లో ఊరేగింపుతో పురోహిత్య కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు కోలాట నృత్యాలతో ఆత్మీయ వాతావరణాన్ని సృష్టించారు. ఈ వేడుకలో రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి, జ్యోతి రెడ్డి, సంతోష్ యాదవ్, వీరన్న, కొప్పుల రవీందర్ రావు, జక్కుల మనోహర్ రావు, బీముని సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## డీఎస్పీగా ఎంపికైన గుడెల్లి సృజనను సన్మానించిన ఆర్జీ-3 జీఎం


**రామగిరి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :**
డీఎస్పీగా ఎంపికైన గుడెల్లి సృజనను ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు సన్మానించారు. ఓసీపీ-1లో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న గుడెల్లి రాజేశం-రాణి దంపతుల కుమార్తె సృజన, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షలో 505 మార్కులతో స్టేట్‌లో 35వ ర్యాంకు సాధించి డి.ఎస్.పిగా ఎంపికవగా రామగుండం-3 ఏరియా జీఎం నరేంద్ర.సుధాకరరావు శుక్రవారం జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం సుధాకరరావు మాట్లాడుతూ పోటీపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సృజనను స్ఫూర్తిగా తీసుకుని క్రమబద్ధమైన ప్రణాళికతో చదివి లక్ష్యాలను సాధించాలన్నారు. సృజన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించే గ్రూప్-1 వంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించడం సంతోషంగా ఉందని



భవిష్యత్తులో యూపీఎస్సీ సివిల్స్‌లో ఉత్తీర్ణత సాధించడం తన ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, ఏరియా సేవా సమితి సంయుక్త కార్యదర్శి బి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు

**వేములవాడ, అక్టోబర్ 3, (ప్రజాజ్యోతి):**
వేములవాడ మున్సిపల్ లో విలీన గ్రామమైన శాత్రాజుపల్లిలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. శమీ వృక్షం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అనంతరం ఒకరికొకరు శమీ పంచుకొని ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం,మాజీ కౌన్సిలర్ జయ సలీం,సంఘ అధ్యక్షులు గుడిసె మనోజ్, గుడిసె మనోజ్ కుమార్, మెట్ట దేవానంద్,కొమురయ్య, పవన్ కుమార్,టీఆర్ఎస్ 2 వార్డ్ అధ్యక్షులు గుడిసె అనిల్,జర్నలిస్ట్ గుడిసె కిషన్,కాంగ్రెస్ నాయకులు, గుడిసె పవన్ కుమార్,గుడిసె కరుణాకర్, గుడిసె ప్రభాకర్,దాసరి ప్రవీణ్, మల్లారం తిరుపతి,రెండు మిద్దెలు సురేష్,బండ మహేందర్, అక్కెనపల్లి ప్రదీప్,పోత్తూరు స్వామి,



గుడిసె అక్షయ్,చందు, లింగంపల్లి లక్ష్మీరాజ్యం,గుడిసె పురుషోత్తం, దీపక్,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు ఉచితంగా అక్కడ నేర్పించడం అభినందనీయం

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్

**ఎన్ టి పి సి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 3:**
ఆనాటి యుద్ధ కళలు అంతరించిపోకుండా జీవం పోస్తూ నేటి తరానికి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అకాడలో శిక్షణ ఇవ్వడం అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని కీర్తి శేషులు కంది రాజయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కంది నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ హనుమాన్ అకాడ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ మేరకు గురువారం సాయంత్రం ఎన్ టి పి సి మేడిపల్లి సెంటర్లో శ్రీ హనుమాన్ అకాడ ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అకాడ ప్రదర్శనను ప్రారంభించి కత్తి సాము కర్ర సాము



చేశారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన కర్ర సాము, కత్తి సాము, డాల్, తల్వార్, బల్లెం, స్టార్ మంటలతో చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ అకాడమీ ఏర్పాటుకు తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి, దీటీ బాలరాజు, ఆసిఫ్ పాషా, మడి పెల్లి మల్లేష్, కంది చంద్రయ్య, కంది వెంకటేశ్వర్లు,కంది ఆంజనేయులు, ముత్యాల సాయిరాం, కీర్తన్, శ్రీకాంత్, అశ్విన్, గిరి చరణ్, సిరివెన్నెల, స్ఫూర్తి, శివాని, క్షేత్ర, హరిణి, హాసిని, అకిరా నందన్, మహత్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పోలీసు జాగిలం డానీ మృతి



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 03,ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన పోలీసు జాగిలం డానీ గురువారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందింది .డానీ మృతి పట్ల కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ శుక్రవారం మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డొబెర్మెన్ పిన్‌శ్చర్ జాతికి చెందిన డానీ 2015 బ్యాచ్‌కు చెందినదని డానీ ట్రాకర్ జాగిలంగా ప్రత్యేక శిక్షణ పొంది, గత 10 సంవత్సరాలుగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల పరిష్కారంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు.ముఖ్యంగా దొంగతనాలు,హత్యల వంటి అనేక కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో తన వంతు కృషి చేసిందన్నారు,ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్ జానిమియా,డాగ్‌హ్యాండ్లర్‌లుమురళి,రాజు,శంకర్,మహేందర్,కపిల్,రాజిరెడ్డి, రాజు,ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లిమక్త లో ఘనంగా దసరా వేడుకలు

**కోనరావుపేట: అక్టోబర్.03(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చెడుపై మంచిని సాధించిన విజయానికి సాంకేతంగా జరుపుకునే ప్రత్యేకమైన దసరా పండుగ అని అన్నారు విజయదశమి మన అందరి జీవితాలు సుఖ సంతోషాలు నింపాలని ఆ దుర్గామాత కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పంటలు పండాలని రైతులందరూ సుభిక్షంగా ఉండాలని తెలిపారు అనంతరం ఒకరినొకరు జమ్మిపెట్టుకొని అలైబాలై తీసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 03,ప్రజాజ్యోతి:** ఓ వ్యక్తి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో ద్వారా కనుగొని బాధితుడికి సెల్ ఫోన్ ను శుక్రవారం అప్పగించారు.సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బెజ్జంకి జాన్సన్ అనే వ్యక్తి తన వివో ఫోనును ఇరుకుల గ్రామంలో వెళుతుండగా మార్గం మధ్యలో సెల్ ఫోన్ పోయింది.బాధితుడు పోలీసుల సహాయంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెబ్ సైట్ లో పూర్తి వివరాలు పొందుపరచగా పోలీసులు సెల్ ఫోన్ ను కనుగొని ఏ నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా బాధితుడు జాన్సన్ కు సెల్ ఫోన్ ను అప్పగించారు.



## బండి సంజయ్ నీ కలిసిన ఎల్లారెడ్డిపేట గౌడ సంఘం నేతలు

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం నాయకులు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్ల మెంట్ సభ్యులు బండి సంజయ్ నీ కలిశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు చందు పట్ల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బండి సంజయ్ వద్దకు వెళ్ళిన గౌడ సంఘం నాయకులు గ్రామంలో నిర్మిస్తున్న తమ కుల దేవత రేణుకా ఎల్లమ్మ ఆలయం నిర్మాణం పూర్తి చేయుటకు ఎం పి లాడ్స్ నిధులు మంజూరు చేయాలని కోరారు. గౌడ కులస్తుల విజ్ఞప్తి మేరకు అట్టి నిధులు మంజూరుకు కృషి చేస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డిపేట పట్టణ శాఖ అధ్యక్షులు గంట బాలకృష్ణ గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు పందిర్ల లింగం గౌడ్, గౌడసంఘం అధ్యక్షులు గంట దేవయ్య గౌడ్, ఉపాధ్యక్షులు చింతకింది కిషన్ గౌడ్, పందిర్ల సత్తయ్య గౌడ్, గంట అంజయ్య గౌడ్ ,పుల్లయ్య గారి తిరుపతి, చింతకింది దేవయ్య గౌడ్ ,నాగుల ఎల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విజయదశమి నుండి ప్రజలందరికీ శుభాలు కలగాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్- ఎడ్లబండిపై సందడి చేసిన ఆది శ్రీనివాస్**





**వేములవాడ, అక్టోబర్ 3, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో విజయ దశమి సందర్భంగా సాయి బాబా ఆలయంలో గల జమ్మి చెట్టు శమి పూజలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అమ్మవారికి, జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ అనంతరం జమ్మిని పంచుతూ అలయ్ బలాయ్ తీసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయంగా దసరా (విజయదశమి ) జరుపుకుంటారని తెలిపారు. అనంతరం విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ శమీ పూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలయ్ బలాయ్ తీసుకొని, పెద్దల ఆశీర్వాదం తీసుకొని శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం మన సంస్కృతి సంప్రదాయాల్లో భాగమని న్ పేర్కొన్నారు. ఈ విజయదశమి అందరూ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ విజయదశమి నుండి ప్రతి ఒక్కరి జీవితంలో మరిన్ని విజయాలు సాధించేలాఆశీర్వాదంఉండాలనిఅమ్మవారిని ప్రార్థించారు.దసరా పర్వదినం సందర్భంగా వేములవాడ పట్టణంలో నిర్వహించిన ఎడ్ల బండి ఊరేగింపులో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడ్ల బండిని స్వయానా నడుపుతూ వేములవాడ పట్టణ పుర వీధుల్లో తిరుగుతూ సందడి చేశారు.

## కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలపై కాషాయ జెండా ఎగరేస్తాం

**-ప్రజలంతా బీజేపీవైపే చూస్తున్నారు-ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం**

**-మిమ్ముల్ని గెలిపించుకునే బాధ్యత నాదే-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**




**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో,అక్టోబర్( ప్రజాజ్యోతి):** కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాలను బీజేపీ కైవసం చేసుకోబోతోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు.సాయంత్రం కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్స్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీల సమావేశానికి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఎప్పుడెప్పుడు ఓడిద్దామా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, తాను సైతం ఎన్నికలు ఎప్పుడెప్పుడు జరుగుతాయా అని ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. తాజామాజీ సర్పంచులు, రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులే ఈసారి కాంగ్రెస్ ను ఓడించబోతున్నారని, బీజేపీకి వాళ్లే బ్రాండ్ అంబాసిడర్లు కాబోతున్నారని పేర్కొన్నారు. అభ్యర్థులకు టిక్కెట్ల కేటాయింపు విషయాన్ని బీజేపీ రాష్ట్ర నాయకత్వం చూసుకుంటుందని తెలిపారు. ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారని తెలిపారు. బీజేపీ బలం, బలగం పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలేనని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సీట్లు గెలుచుకోవడానికి ఇంతకంటే మంచి అవకాశం రాదన్నారు. కరీంనగర్ జిల్లా పరిషత్ పీఠంపైకాషాయ జెండాను ఎగరేయబోతున్నామని జోష్యం చెప్పారు. కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, కోమాల అంజనేయులు, వాసాల రమేశ్, రామ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట గాంధీ చౌరస్తా కి 75 ఏళ్ళ చరిత్ర

**-5500తో గాంధీ విగ్రహం కొనుగోలు-గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం...**

**-గాంధీ జయంతి సందర్భంగా ఆర్యవైశ్యులు...**

**జమ్మికుంట, అక్టోబర్ 3 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా కి 75 ఏళ్ళ చరిత్ర ఉంది. గాంధీ విగ్రహ ప్రతిస్థాపన జైహింద్ ఫౌండేషన్ పేరుతో 11,200 విరాళాలు సేకరించి స్థాపించారు. దీనికి రావికంటి శంకరయ్య కార్యదర్శిగా వ్యవహరించారు. గాంధీ విగ్రహాన్ని 5500రూపాయలతో మద్రాసు నుండి తీసుకువచ్చారు. 1950లో హైదరాబాద్ ప్రభుత్వ ప్రధాన మంత్రి ఎం.కె. వెల్లొడి ఆవిష్కరించారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతిష్టాపన విశేషాలను వారి వారసులు విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు సురేందర్ గుర్తు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాదు-కొత్త డిల్లీ రైలు మార్గంలో 1932లో మహాత్మా గాంధీ ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్నట్టు తెలియంతో చుట్టుపక్కల గ్రామస్తులు ఎడ్ల బండ్లు కట్టుకుని రైల్వే స్టేషనుకు వచ్చారని అదే సమయంలో జమ్మికుంటలో కొన్ని నిమిషాలు పాటు రైలు ఆపి ప్రజలను ఉద్దేశించి గాంధీజీ మాట్లాడారని గుర్తు చేశారు. దాని గుర్తుగానే గాంధీజీ మృతి చెందగానే చౌరస్తా కట్టాలని అలోచనతో రావికంటి శంకరయ్య కమిటీ గాంధీ చౌరస్తా ని స్థాపించారని, ఆయన ఆశయాలను కొనసాగిద్దాం అని అన్నారు. గాంధీ విగ్రహ ఏర్పాటుకు ఈ దాతలు విరాళాలు ఇచ్చారు. 3000 జమ్మికుంట వర్తక సంఘం, 1200 బందెల్లి రాజపారు, 1025 శ్రీ కొండూరు రామలింగం, 1025 కొండూరు బుచ్చిరాజలింగం,1025 కొండూరు



మంకయ్యలింగం, 1025 సరస్వతి ఆయిల్ అండ్ రైస్ మిల్, 1025 వరంగల్ ఇండస్ట్రీస్ అండ్ కొ లిమిటెడ్, 1000 ఎన్. బాలయ్య, హైదరాబాదు 516 కరండ్ల జగన్నాథం, 516 సామల దుర్గయ్య అండ్ నర్మెట్ట దక్షిణామూర్తి వరంగల్,516 కె. కనకయ్య చెల్పూర్ దాతలు గా నిలిచి గాంధీ విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు గంప సురేందర్, బచ్చు శివ కుమార్, యాంసాని సమ్మయ్య, వాసవి క్లబ్ అధ్యక్షులు అయిత రమేష్, ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, రేణిగుంట రాజు ,ఆకినపల్లి శ్రీనివాస్, రావికంటి రవీందర్, అయిత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల సమావేశంలో స్థానిక ఎన్నికల ప్రణాళికలు

**-హైదరాబాద్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నేతల కీలక సమావేశం**



**వేములవాడ, అక్టోబర్ 3, (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, సిరిసిల్ల ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, హుజూరాబాద్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సహా ఇతర ప్రధాన నేతలు పాల్గొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, విజయానికి తీసుకోవాల్సిన చర్యలు, నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు వంటి కీలక అంశాలపై చర్చ జరిగినట్లు నేతలు వెల్లడించారు.

# సీపీ కార్యలయంలోగాంధీ జయంతి వేడుకలు




**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 03,ప్రజాజ్యోతిః** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో గురువారం జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ సత్యం,అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు.అనేక దేశాలు నేటికీ ఆయన మార్గాలను అనుసరిస్తున్నాయని తెలిపారు.మనం కూడా మహాత్మ గాంధీ ఆశయాలను పాటిస్తూ వాటిని ముందు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ జానిమియాతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో ఆయుధ, వాహన పూజలు



**ఇల్లందకుంట,అక్టోబర్03 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తో కలిసి వేదపండితులచే ఆయుధ, వాహన పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులతో మండల ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. పోలీస్ సిబ్బంది ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా విధులను సక్రమంగా నిర్వహించాలని కోరుతూ పోలీసు సిబ్బందికి, మండలం ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## విధులకు ఆటంకం కల్గించిన వ్యక్తి పై కేసు నమోదు

**ఇల్లందకుంట,అక్టోబర్3( ప్రజాజ్యోతి ) :**దసరా పండుగ రోజు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ని బూతు మాటలు తిడుతూ భుజంపై చేయి వేసి నెట్టివేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గురువారం మండలంలోని సిరిసేడు గ్రామంలో సాయంత్రం శమి పూజ వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పల్ల%శీ% అశోక్ ని సిరిసేడు కి చెందిన రేణికుంట్ల ప్రవీణ్ (29) బైక్ పై తిరుగుతూ కానిస్టేబుల్ అశోక్ వద్దకు వచ్చి బండి ఆపి బూతు మాటలు తిడుతూ భుజంపై చేయి వేసి నెట్టివేసి జమ్మి చెట్టు వద్దకు పోనివ్వకుండా విధులకు ఆటంకపరుచుతు ఇబ్బందులకు గురిచేయగా కానిస్టేబుల్ అశోక్ ఫిర్యాదు మేరకు ప్రవీణ్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## మృతుల కుటుంబాల కు పరామర్శ

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 3ః** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట్ ఓదెల మండలంలోని గుంపుల గ్రామాల్లో ఇటుకల మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శుక్రవారం పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణసదయ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## సుద్దాలలో చెన్నకేశవ స్వామి రథోత్సవం

**కోనరావుపేట: అక్టోబర్.02(ప్రజా జ్యోతి)ః** కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో చెన్నకేశవ స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చెన్నకేశ్వర స్వామిని రథంపై పురవీధుల నుండి ఊరేగింపుగా తీసుకవెళ్లారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు ఆలయ పూజారి లక్మయ్య బుర్ర రమేష్ నందగిరి అంజయ్య గౌడ్ కనకసిద్దిరములు తదితరులు ఉన్నారు.

